


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 ఏప్రిల్ 2024




# ఇచ్చేది రూ.10... దోచేది రూ.1000 - ఇదే జగన్ స్కీం




* ప్రజల జీవన ప్రమాణాలు పెంచకుండా ఛార్జీల బాదుడు పాలకుడు జగన్

* అతని కుటుంబ గొడవలు రాష్ట్ర ప్రజల గొడవలు కాదు

* కూటమి ప్రభుత్వంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ఉంటుంది

* రైల్వేకోడూరు వారాహి విజయభేరి యాత్రలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు

శతఘ్ని న్యూస్: 'గత ఎన్నికల్లో తన స్వలాభం కోసం చెల్లిని, తల్లిని ఉపయోగించుకున్నాడు. ఇప్పుడు వారు నీ నుంచి ఎందుకు దూరమయ్యారు..? ఉపయోగించుకోవడం, వదిలేయడం జగన్ కు అలవాటు. పులివెందుల కల్చర్.. కడప కల్చర్.. రాయలసీమ కల్చర్. ఇప్పుడు కొత్తగా తనను మేం ఎగతాళి చేస్తున్నాం అని నాటకం ఆడుతున్నాడు. నేను కూడా రాయలసీమ వాసినే. మేమెందుకు నిన్ను ఎగతాళి చేస్తాం. వాళ్ల ఇంట్లోని కుటుంబ కలహాలు, గొడవలు మన మీద నెట్టేసి సానుభూతి పొందాలన్నదే జగన్ కుట్ర' అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారు. జగన్ ఇంట్లోని గొడవలు రాష్ట్ర గొడవలు కాదు... మీరు తేల్చుకోవాల్సిన తగాదాలు రాష్ట్ర ప్రజలకీ అవసరం లేదని చెప్పారు. గురువారం రాత్రి రైల్వే కోడూరులో నిర్వహించిన వారాహి విజయభేరీ యాత్ర సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు, కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ అరవ శ్రీధర్ గార్లతో కలిసి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ "శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి, శ్రీ వివేకానంద రెడ్డి రామలక్ష్మణులు మాదిరి ఉండేవారు. వివేకానంద రెడ్డిని ఎమ్మెల్సీగా ఓడించింది భాస్కర్ రెడ్డి, అవినాష్ రెడ్డిలు. కావాలని వారి రాజకీయ ఎదుగుదలకు అడ్డు వస్తున్నారనే ఆయనను అప్పట్లో ఎమ్మెల్సీగా ఓడించారు. కడప ఎంపీ సీటును తనకు ఇవ్వాలని, కుదరకపోతే షర్మిలకు ఇవ్వాలని వివేకానంద రెడ్డి అడిగితే చంపేశారు. అన్నలు, చెల్లెళ్లు, అక్కలు, బామ్మలు అని తియ్యగా మాట్లాడుతూ ఘోరంగా దగా చేసే వ్యక్తి జగన్. భార్య మాట విని, కన్నతల్లిని దూరం పెట్టిన వ్యక్తి జగన్. మీ కుటుంబ గొడవలు రాష్ట్ర గొడవలు కాదు.. గొడవలు ఏమైనా ఉంటే మీరు మీరు చూసుకోండి కాని రాష్ట్రం మీదకు తోయకండి. ప్రతి ఎన్నికల్లో అమాయకుడిగా ఫేస్ పెట్టి, తర్వాత ఘోరాలు చేసే వ్యక్తి జగన్ కాబట్టే ఇవన్నీ చెబుతున్నాను.

* ఎన్నికలు రావడంతో పరదాలు తీసి వస్తున్నాడు

జగన్ అనే అహంకారి విధ్వంసం చేసి రాష్ట్రాన్ని దోపిడీ చేశాడు. అలాంటివాడిని ప్రజలంతా ఇంటికి పంపాలి. అయిదేళ్లుగా పరదాలు కట్టుకొని తిరిగాడు. నేను, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేశాం. ఎప్పుడు అయినా పరదాలు కట్టుకొని వచ్చామా..? ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి పరదాలు తీసేసి వస్తున్నాడు. జగన్ తన పాలనలో రైల్వే కోడూరుకు ఏమైనా చేశాడా..? కడపకు ఏమైనా చేశాడా..? ఏమైనా చేస్తే చెప్పమని సవాల్ విసురుతున్నాను. అన్నమయ్య డ్యాం ను కాపాడలేని వ్యక్తి మూడు రాజధానులు కడతాడంట. చేతకాని ముఖ్యమంత్రి. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అడ్రస్ లేకుండా చేశాడు. ఈ సైకో పోవాలి.. కూటమి రావాలి. గత అయిదేళ్లలో ప్రజల జీవితాల్లో మార్పు లేదు. ఖర్చులు పెరిగాయి. ఆదాయం పెరగలేదు. జీవితం భారమైంది. దీనికి ఈ పాలకుడే కారణం. ఇంత చెత్త ముఖ్యమంత్రిని జీవితంలో చూడలేదు. కరెంటు ఛార్జీలు తొమ్మిదిసార్లు పెంచాడు. గత ఎన్నికల ముందు కరెంటు ఛార్జీలు పెంచనని చెప్పిన ఈయన అధికారంలోకి వచ్చాక 9 సార్లు ఛార్జీలు పెంచాడు. సామాన్యుడికి రూ.200 కరెంటు బిల్లు, వైసీపీ పాలనలో రూ.1000 అయింది. నిత్యావసరాలు, బస్సు ఛార్జీలు, మద్యం ధరలు పెంచాడు. అన్నిట్లో బాదుడే. నాసిరకమైన మద్యంతో ప్రాణాలు తీస్తున్నాడు. రూ.60 మద్యం రూ.200 చేశాడు. ఆ డబ్బు జగన్ కే పోతోంది. నాసిరకం మద్యం తో ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేసి ఆడపడుచుల మాంగల్యం తెంచేసిన వ్యక్తి ఈ జలగ. ఇచ్చేది రూ.10 అయితే, దోచేది రూ.1000 ఇదే జగన్ స్కీం. రాజకీయాల్లో కిరణ్ కుమార్ రెడ్డి నేను విభేధించాం. వ్యక్తిగత విబేధాలు లేవు. సిద్ధాంతపరంగా పోరాటం ఉంటుంది. సమైక్యంగా రాష్ట్రం ఉండాలని ముఖ్యమంత్రిగా కిరణ్ రాజీనామా చేశాడు. అదే జగన్ సోనియా వెనుక దాక్కుని సమైక్యాంధ్ర పేరుతో నాటకాలు ఆడాడు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జగన్ రెడ్డి అసలు ఎప్పుడూ రాష్ట్రంలోనే లేడు. ఎవరికీ కనిపించలేదు. తండ్రి కూడా నిన్ను భరించలేకపోయాడు. నువ్వు ఉంటే ఏదో తప్పు చేసి ఆయనకు చెడ్డపేరు వస్తుందని బెంగళూరు పంపేశాడు. అదీ నీ చరిత్ర.

* పాపాల పెద్దిరెడ్డి లెక్కలు బయటకు తీస్తాం



పాపాల పెద్దిరెడ్డి కుటుంబం ఈ ప్రాంతంలో విలువైన బెరటీస్ దోచుకుంది. ఎర్రచందనం ముఠా నాయకుడు ఎవరు అని ప్రజలు అడుగుతున్నారు..? మేం అధికారంలో ఉన్నపుడు ఎర్రచందనం స్మగ్లర్లను నియంత్రించాం. ప్రజల ఆస్తి అయిన ఎర్రచందనం అమ్మి రాష్ట్రం అభివృద్ధికి పెట్టాలని అనుకున్నాం. వీళ్లు మాత్రం స్మగ్లర్లను ప్రోత్సహించి ఎర్రచందనం దోచుకుంటున్నారు. రాత్రికి రాత్రి స్మగ్లర్లను దించుతున్నారు. మద్యం డబ్బులు, ఇసుక, గనులు, ఎర్రచందనం దోచేసిన డబ్బులతోనే ఇప్పుడు మళ్లీ ఎన్నికలకు వస్తున్నారు. పెద్దిరెడ్డి అరాచకాలు నాకే అర్థం కావడం లేదు. నేను కన్నెర్ర చేసి ఉంటే అసలు ఈ పెద్దిరెడ్డి ఇలా బయటకు వచ్చే వాడా..? ఆవలపల్లి రిజర్వాయర్ పేరుతో పని చేయకుండా రూ.600 కోట్లు దోచేసిన వ్యక్తి పెద్దిరెడ్డి. ఎన్జీటీ అభ్యంతరం తెలిపి రూ.100 కోట్ల ఫైన్ వేస్తే, రూ.25 కోట్ల ప్రజాధనం కట్టారు. హంద్రీనీవా పనులు పూర్తి చేయలేదు. గాలేరి నగరి పనులు పూర్తి చేయలేకపోయారు. ఇక్కడ నీళ్లు తేకుండా హంద్రీనీవాకు గండి కొట్టించి డబ్బు కొట్టేశారు. మేం పోరాడితే అంగళ్లలో 600 మందిపై కేసులు పెట్టారు. పెద్దిరెడ్డి పని అయిపోయింది. నీ కుటుంబ పాలన అయిపోయింది. నీ దోపిడీకి అంతం పలుకుతాం. నీ దగ్గర డబ్బులుంటే నా దగ్గర ప్రజాబలం ఉంది. ప్రజల డబ్బు కొట్టేసి ఎన్నికల్లో రూ.10 వేలు ఇవ్వడానికి వస్తున్నాడు. పెద్దిరెడ్డి నీకు కొవ్వు ఎక్కింది. బలిసి ఉన్నాడు. ఇది బలుపు కాదు... వాపు అని మేం నిరూపిస్తాం. పెద్దిరెడ్డి కొడుకు పిల్ల బచ్చా మిథున్ రెడ్డి పిఠాపురం వెళ్లాడు. అక్కడ పవన్ కళ్యాణ్ గారిని ఓడిస్తానని ప్రగల్భాలు పలుకుతున్నాడు. పెద్దిరెడ్డి నన్ను ఓడిస్తాడని చెబుతున్నాడు. నడమంత్రపు సిరి వచ్చి, కొవ్వు ఎక్కి ఇష్టానుసారం ప్రవర్తిస్తే, ప్రజలంతా తిరగబడతారు. నీ అంతానికి జనసైనికులు, తెలుగు తమ్ముళ్లు, బీజేపీ దళం సిద్దంగా ఉంది. పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా భూస్థాపితం చేస్తాం.

* సునీత పోరాడితేనే హత్య అని తేలింది

హూ కిల్డ్ బాబాయ్... అని అడుగుతున్నాను. సొంత బాబాయిని చంపిన హంతకుడ్ని పక్కన పెట్టుకొని అంతా దేవుడికే తెలియాలి అని జగన్ అంటాడు. ప్రజలందరికీ తెలుసు కాని, జగన్ కే తెలీదా..? బాబాయి హత్య ను మొదట గుండెపోటు అని, తర్వాత నారాసుర రక్త చరిత్ర అని సాక్షిలో రాయించాడు. వివేకానంద పోస్టుమార్టం కోసం కూడా వివేకా కూతురు సునీత గట్టిగా పట్టు పడితేనే పోస్టుమార్టంలో హత్య అని తెలిసింది. ఇంట్లో గొడవలు మాకు చుట్టాలని చూస్తావా..? ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలన్నదే మా ఉద్దేశం. అందుకే కూటమి గా ప్రజలకు మంచి చేసేందుకు వస్తున్నాం. కూటమి వస్తూనే జగన్, పెద్దిరెడ్డి గ్యాంగులు చేసిన అవినీతిపై విచారణ చేసి, బేడీలు వేస్తాం. చిత్తూరులో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే వ్యక్తికి టిక్కెట్ ఇచ్చిన దివాళాకోరు పార్టీ వైసీపీ. చెయ్యేరు నది నుంచి ఇసుక దోపిడీ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాగానే కోడూరు వెంకటగిరి రోడ్డు విస్తరణ చేస్తాం. బొప్పాయి, అరటి సాగు ఎక్కువ. ప్రాసెసింగ్ పరిశ్రమలు పెడతాం. జిల్లాల విభజనలో రాజంపేటకు అన్యాయం చేసి, పుంగనూరును చిత్తూరులో కలిపేలా చేశాడు. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని, మదనపల్లి చేయాలని కోరితే దాన్ని పక్కన పెట్టేశారు. కనీసం వారి అభ్యర్థన ఆలకించలేదు. కూటమి ప్రభుత్వంలో అవసరం అయితే మళ్లీ జిల్లాలను పునర్ వ్యవస్థీకరణ ఉంటుంది. రెండు జిల్లాలు అధికం అయినా ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తాం. అందరికీ తగిన న్యాయం చేస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి శ్రీ తాతంశెట్టి నాగేంద్ర, టీడీపీ నేతలు శ్రీ ముక్క రూపానందరెడ్డి, శ్రీ బత్యాల చెంగల్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 ఏప్రిల్ 2024




# రాయలసీమలో వైసీపీని నేలకూల్చండి



* జగన్ ను ఓటు ఆయుధంతో అధ:పాతాళానికి తొక్కేయండి
* నిర్భయంగా ఓటేయండి.. మీ వెనుక నేనుంటాను
* పెద్దిరెడ్డి ఈ ప్రాంతాన్ని సామంతరాజులా రౌడీయిజంతో పాలిస్తున్నాడు
* సంపద అంతా పెద్దిరెడ్డి కుటుంబం దగ్గరే ఉంది
* పెద్దిరెడ్డి ప్రాంతంలోకి ఎవరు వెళ్లినా, ప్రశ్నించినా ప్రాణాలు తీస్తున్నారు
* కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలకు తగిన ప్రాధాన్యం
* కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ‘ ప్రసాద్ ‘ స్కీం ద్వారా ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధి
* రాజంపేట ప్రజాగళం సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ‘రాయలసీమలోని ఓ ప్రాంతంలో ప్రజలంతా ఉపాధి కోసం బయట ప్రాంతాలకు, గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్తుంటే, ఇక్కడి డబ్బంతా ముగ్గురు దగ్గరే ఉండిపోయింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి తమ్ముడు వద్దనే అది ఉండిపోయింది. వాళ్లు ఈ ప్రాంతాన్ని సామంతుల్లా పాలిస్తూ దోపిడీలకు, దౌర్జాన్యాలకు, రౌడీయిజానికి కేరాఫ్ చేశారు. వీళ్లను ఎవరూ ఏమీ అనకూడదు. కనీసం ఈ ప్రాంతంలోకి వచ్చినా దాడులు చేయిస్తార’ని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. స్థానికంగా ఉండే డ్యాంలు కొట్టుకుపోతుంటే, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డిలు లిక్కర్ మాఫియా నడిపిస్తున్నారు. రౌడీయిజం పెంచి పోషిస్తున్నారు.. సామాన్యులు వీళ్లను ప్రశ్నిస్తే కొట్టడాలు, చంపడాలు వరకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాజంపేటలో నిర్వహించిన ప్రజాగళం సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఎస్.బాల సుబ్రహ్మణ్యం గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... “2022 నవంబరులో స్థానికంగా పడిన భారీ వర్షాలకు అన్నమయ్య డ్యాం నిండిపోతోందని ముందుగానే తెలిసినా, పై నుంచి హెచ్చరికలు ఉన్నా డ్యాంలోని నీరు కిందకు వదల్లేదు. దీనికి ప్రధాన కారణం వైసీపీ నాయకుల ఇసుక దోపిడీ. ఇసుకను వాహనాల్లో ఎత్తిపోసుకోవడానికి డ్యాం నుంచి సకాలంలో గేట్లు తెరవలేదు. ఫలితంగా 39 మంది ప్రాణాలు పోయాయి. 9 గ్రామాలు నీటిలో మునిగిపోయాయి. 3 వేల మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. వందలాది ఎకరాలు నాశనం అయ్యాయి. డ్యాం తెగిపడే విషయం అర్థమై డ్యాం లష్కర్ శ్రీ రామయ్య గారు తాను చేయాల్సిన సాయం చేసి, అందరికీ ఫోన్లు చేసి చెప్పడంతో ఎన్నో ప్రాణాలను ఆయన కాపాడగలిగారు. అలాంటి గొప్ప పని చేసిన శ్రీ రామయ్య గారిని జనసేన పార్టీ తరపున తగిన సాయం చేసి, గౌరవించుకున్నాం. అయితే నాయకుల ఇసుక దోపిడీని మాత్రం మరిచిపోలేం. అంతమందిని పొట్టపెట్టుకున్న వీరి ఇసుక దాహానికి ఓటుతోనే బుద్ధి చెప్పాలి.

*** పెద్దిరెడ్డి ఈ ప్రాంతాన్ని రౌడీయిజానికి అడ్డా చేశారు**

పెద్దిరెడ్డి ఇక్కడ స్థానిక యువతకు ఉపాధిని దూరం చేశాడు. ఒక్క పరిశ్రమ తీసుకొచ్చింది లేదు. పైగా అమర్ రాజా లాంటి పరిశ్రమను వెళ్లగొట్టారు. ఈ ప్రాంతం ఆయన జాగీరులాగా వ్యవహరిస్తున్నారు. సభ పెట్టుకోవడానికి అంగళ్లు వచ్చిన శ్రీ చంద్రబాబు గారి మీద దాడి చేయించి, తిరిగి 5 కేసులు పెట్టించాడు. పుంగనూరులో అడ్డగోలుగా పంచాయతీలను భయపెట్టి ఏకగ్రీవం చేసుకున్నారు. ఇసుక టిప్పర్ల మీద వీళ్ల పేరుంటే ఎవరూ ఆపడానికి లేదు. పులిచర్లలో ఓ సగటు మనిషి ప్రశ్నిస్తే అతడి రెండు చేతులు విరగ్గొట్టారు. మరో చోట దందా ఏంటని అడిగితే రెండు కాళ్ల నరికేశారు. ఏంటి వీళ్ల అరాచకం.. అసలు ఎందుకీ రౌడీయిజం. ఇలాంటి నాయకులను ఇంటికి పంపాలా లేదా..? మనం భయపడుతూ ఎంత కాలం బతకాలి..? వీళ్లకు ప్రజాస్వామ్య పద్ధతిలో బుద్ధిచెప్పే సమయం వచ్చేసింది. కూటమి ప్రభుత్వం వస్తేనే శాంతి భద్రతలు చాలా బలంగా ఉంటాయి. సగటు మనిషికి రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటాం. ఇక్కడి యువత కోపం, కసి మనల్ని ఎవడైతే బాధ పెడుతున్నాడో వాళ్లమీద చూపించాలి.



*** ఆయన ప్రాంతానికి అమూల్ రాదు.. శ్రీజ డెయిరీని నాశనం చేశారు**

రూ.10 వేల కోట్ల జీఎస్టీని ప్రభుత్వానికి ఎగ్గొట్టిన వ్యక్తి పెద్దిరెడ్డి... అతడి గుంపు. ఈ ప్రాంతానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫాక్షనిజం, రౌడీయిజం తీసుకొచ్చారు. ఈ రౌడీయిజం పోవాలి అంటే కూటమి రావాలి. ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలి. ఎన్నో వేల మందికి ఉపాధి చూపించే హెరిటేజ్ ను తీసేస్తానని చెప్పిన జగన్ అమూల్ ను తీసుకొచ్చాడు. రాష్ట్రమంతా అమలయ్యే అమూల్ పాలు పెద్దరెడ్డి ఇలాకాలో కనిపించవు. తన శివశక్తి డెయిరీ కోసం అమూల్ ఉండదు. గతంలో ఈ ప్రాంతంలో మహిళలతో నడిచే శ్రీజ డెయిరీ 5 వేల లీటర్ల పాలు సేకరించేది. దాన్ని రాకుండా చేశారు. శ్రీజ డెయిరీను ఈ ప్రాంతంలో నాశనం చేశారు. వీళ్ల జోలికి ఎవరు వచ్చినా వాళ్లని నాశనం చేసే ఆలోచన వీళ్లది. ఎంతకాలం వీరి దాష్టికాలను భరిస్తాం. అసలు ఈ ముఖ్యమంత్రికి క్లాస్ వార్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.

*** ప్రసాద్ స్కీంతో ఈ ప్రాంత అభివృద్ధి**

ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ గొంతునవుతా. అన్నమాచార్య, కన్నప్ప వంటి మహానుభావులు తిరిగిన నేల ఇది. పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవచ్చు. సోమశిల బ్యాక్ వాటర్ ను పర్యాటక ప్రాంతంగా, బౌద్ధరామాలు, సిద్ధవటం కోట, ఒంటిమిట్ట క్షేత్రం, నందలూరు సోమనాథ ఆలయం వంటి అన్ని ప్రాంతాలను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దవచ్చు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘‘ప్రసాద్’’ స్కీం ద్వారా ఈ ప్రాంతాలను కలిపి అద్భుత ప్రాంతాలుగా చేయవచ్చు. దీన్ని ఈ ప్రాంతానికి తీసుకు రావాలంటే కూటమి ప్రభుత్వం రావాలి. ప్రజల భవిష్యత్తు కోసం దశాబ్దంగా పోరాటం చేస్తున్నా. నాకు ఇదేమీ సులభంగా రాలేదు. కష్టపడ్డాను. రాయలసీమలో కూడా వైసీపీని నేలకొరిగేలా చేస్తాం. మీరు ఎవరికీ, దేనికి భయపడకండి. మీరు నిర్భయంగా ఓటేయండి. మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డుపెట్టి కాపాడుకుంటా. జగన్ ను మీరు వేసే ఓటు ద్వారా అధ:పాతాళానికి తొక్కిపడేయండి. కూటమి ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించండి. రాజంపేట ఎంపీగా శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా బాల సుబ్రమణ్యం గారికి ఓటు వేయండి’’ అని కోరారు. ఈ సభలో జనసేన పార్టీ నాయకులు శ్రీ సుంకర శ్రీనివాస్, శ్రీ అతికారి దినేష్, శ్రీ శ్రీనివాస రాజు పాల్గొన్నారు.





# గోపాలపురం నియోజకవర్గంలో దగ్గుబాటి పురంధేశ్వరి రోడ్ షో

శతఘ్ని న్యూస్: రాజమండ్రి పార్లమెంటరీ అభ్యర్థి శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి బుధవారం గోపాలపురం నియోజకవర్గంలోని రోడ్ షో జరిపారు. బుధవారం ఉదయం 6:30కి చెరుకుమిల్లి గ్రామంలో ప్రారంభం అయిన ఈ యాత్ర గోపాలపురం, దేవరపల్లి మండలాల మీదుగా రాత్రి 10:00 గంటలకు యర్నగూడెంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి పురంధేశ్వరితో, మాజీ జెడ్ పి చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, గోపాలపురం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు, జనసేన పార్టీ ఇంచార్జీ దొడ్డిగర్ల సువర్ణరాజు మరియు మూడు పార్టీల జిల్లా నాయకులు, నాలుగు మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, వీరమహిళలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ రోడ్ షోని దిగ్విజయం చేసారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 ఏప్రిల్ 2024


## రాయలసీమలో ప్రజా తిరుగుబాటు మొదలయ్యింది



* ఆ తిరుగుబాటు జగన్ ని ఇంటికి పంపడం ఖాయం
* వైసీపీ పాపాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయి
* అధికార మదంతో ఇష్టానుసారం రాజకీయాలు చేస్తున్నారు
* అన్నమయ్య డ్యాం కూల్చారు.. రాజంపేట జిల్లా కేంద్రం రాకుండా చేశారు
* అరాచక శక్తులను ఎదుర్కొనేందుకు మేము సిద్ధం
* వైసీపీని చిత్తుగా ఓడించేందుకు ప్రజలూ సిద్ధం కావాలి
* రాజంపేట ప్రజాగళం సభలో టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ చంద్రబాబు నాయుడు

శతఘ్ని న్యూస్: 'పాలకులు ప్రజాభిప్రాయం మేరకు పరిపాలించకపోతే ప్రజా తిరుగుబాటు ఎదుర్కోక తప్పదు. వైసీపీ ప్రభుత్వం అధికారమదంతో ఇష్టానుసారం రాజకీయం చేస్తోంది. అందుకే రాయలసీమ ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభం అయింద'ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమలోనూ కూటమి అన్ని సీట్లు గెలవబోతోందని, వైసీపీ డ్రామా కంపెనీ మూతబడుతుందని అన్నారు. అన్నమయ్య డ్యాం పాపం అమర్నాథ్ రెడ్డిది అయితే, పింఛా డ్యాం పాపం పెద్దిరెడ్డిదన్నారు. జిల్లా తరలింపు వెనుకా ఆ పెద్దిరెడ్డే ఉన్నాడు. వైసీపీ పాపాలు పెరిగిపోయి సమాజాన్ని నాశనం చేసే స్థాయికి చేరాయన్నారు. మరోసారి వీరికి ఓటు వేస్తే ప్రజల జీవితాలు ఎందుకు పనికి రాకుండా పోతాయని తెలిపారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట ప్రజాగళం సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ చంద్రబాబు నాయుడు గారు ప్రసంగిస్తూ..

### * ఆన్ లైన్లో ఆస్తిని కాజేసి ఆడ బిడ్డను అనాధను చేశారు



రాష్ట్రంలో అరాచక శక్తులు పెరిగిపోయాయి. ఈ అరాచక శక్తులతో తాడోపేడో తేల్చుకునేందుకు మేము సిద్ధంగా ఉన్నాం, ప్రజలు కూడా సిద్ధంగా ఉండాలి. శ్రీ పవన్ కళ్యాణ్ గారు, నేను నాలుగు రోజులు రాష్ట్రంలో కలసి పర్యటించాం. ఈ నాలుగు రోజుల్లో రాష్ట్రంలో మొదలైన తిరుగుబాటు చూసాక జగన్ ని ఇంటికి పంపడం ఖాయం. లేదంటే ఈ వైసీపీ అరాచకాలకు అంతూ పొంతూ ఉండదు. వైసీపీ నాయకులు ఆన్ లైన్లో ఆస్తిని కాజేసి ఈ ఆడబిడ్డను అనాధను చేశారు. ఈ లక్ష్మీప్రసన్న తండ్రి శ్రీ సుబ్బారావు పద్మశాలి. చేనేత కుటుంబం. అప్పుల పాలై ఉన్న భూమిని అమ్ముకొని బిడ్డల్ని చదివించాలనుకున్నాడు. వైసీపీ నాయకులు ఆన్ లైన్లో ఆయన ఆస్తిని రాసేసుకున్నారు. అధికారుల చుట్టూ తిరిగి పని జరగకపోవడంతో బలవన్మరణానికి పాల్పడ్డారు. అది తెలిసి భార్య, ఓ కుమార్తె విషం తాగి చనిపోయారు. ఈ బిడ్డ మాత్రం హైదరాబాద్ లో ఉండి బతికిపోయింది. విషయం తెలిసిన వెంటనే పార్టీ నుంచి రూ.5 లక్షల సాయం అందించాం. ఈ అమ్మాయి బాధ్యత మాది. ఉద్యోగం ఇప్పించి జీవితంలో స్థిరపడే ఏర్పాటు చేస్తాం. వైసీపీ పాపాలు సమాజాన్ని నాశనం చేసే స్థాయికి వెళ్లాయి. అలాంటి వైసీపీకి ఓటు వేస్తే మనమంతా ఏమవుతామో ఆలోచించుకోవాలి.

### * దుర్మార్గ పాలనను ఉపేక్షించి లాభం లేదు

నాలుగు రోజుల క్రితం రాష్ట్రంలో ఆడబిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియచేసేందుకు కోవూరు లక్ష్మి ఢిల్లీ వెళ్లి ఇండియా గేట్ వద్ద వేలు కోసుకున్న పరిస్థితి. మీ జీవితాలు బాగుపడాలంటే ఇక్కడ మిథున్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి చిత్తుగా ఓడాలి. ఇలాంటి దుర్మార్గులను ఉపేక్షించి లాభం లేదు. వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాకూడదు. అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసిన వ్యక్తి జగన్. డ్యాం కొట్టుకుపోయిన తర్వాత బాధితులకు న్యాయం చేసింది లేదు. డ్యాం కొట్టుకుపోయి 40 మంది చనిపోతే, ఆ కుటుంబాలను మేము ఆదుకున్నాం. లష్కర్ రామయ్యకి శ్రీ పవన్ కళ్యాణ్ గారు రూ. 2 లక్షలు ఇస్తే, బాధిత కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి రూ. లక్ష చొప్పున మేము సాయం చేశాం. ఈ ముఖ్యమంత్రి కనీసం ఇళ్లు కూడా కట్టించలేదు. కూలిన అన్నమయ్య డ్యాం కట్టలేని ఈ వ్యక్తి మూడు రాజధానులు కడతాడంట.

### * రాజంపేట నుంచి జిల్లా పోవడానికి పాపాల పెద్దిరెడ్డే కారణం

రాష్ట్రం బాగుండాలంటే కూటమి ప్రభుత్వం రావాలి. యువత బాగుండాలంటే కూటమి అధికారంలోకి రావాలి. మేము అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీ మీద పెడతాం. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. నిరుద్యోగ భృతి ఇస్తాం. అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేస్తాం. బాధితులకు నష్టపరిహారం అందించి పూర్తి స్థాయి పునరావాసం ఏర్పాటు చేస్తాం. రైతులకు ఏడాదికి రూ. 20 వేలు ఆసరా ఇస్తాం. మద్యపాన నిషేధం అని చెప్పిన వ్యక్తి క్వార్టర్ మీద రూ. 140 పెంచేశాడు. ఆ పెరిగిన మద్యం ఆదాయం మొత్తం పాపాల పెద్దిరెడ్డి ద్వారా జగన్ రెడ్డి జేబుల్లోకి పోయింది. విద్యుత్ ఛార్జీలు పెరిగాయి, నిత్యవసరాల ధరలు పెరిగాయి. ఆర్టీసీ ఛార్జీలు పెంచేశారు. ఈ ప్రభుత్వంలో అన్ని ధరలు పెంచేశారు. ప్రజలను సమస్యల్లోకి నెట్టారు. ఇలాంటి వ్యక్తులను చిత్తు చిత్తుగా ఓడించాలి. జిల్లా కేంద్రం వ్యవహారంలో రాజంపేటకు అన్యాయం జరిగింది. జిల్లా తరలిపోవడానికి పాపాల పెద్దిరెడ్డే కారణం. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే జిల్లా వ్యవహారంలో రాజంపేటకు జరిగిన అన్యాయాన్ని సమీక్షిస్తాం. రాజంపేటకు జిల్లా కేంద్రం కావాలి, రాయచోటికి అన్యాయం జరగకూడదు. మదనపల్లి ప్రజల అభీష్టం ఏంటో తెలుసుకుంటాం. మూడు ప్రాంతాలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటాం. రాజంపేటను జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేసి మెడికల్ కాలేజీ ఇస్తాం. అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేస్తాం. మాచపల్లి బ్రిడ్జి పూర్తి చేస్తాం. ఓబిలి, టంగుటూరు హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఝరికోన నుంచి సుండుపల్లి మండలానికి నీరిస్తాం. గాలేరు, నగరి కాలువలు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. అది పూర్తయితే ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు వస్తాయి. విభజన తర్వాత ఒంటిమిట్ట రామాలయాన్ని అభివృద్ధి చేశాం. మరింత చేస్తాం. ఈ సారి సూపర్ సిక్స్ తో వస్తున్నాం. యువతకు యువగళం, ఆడబిడ్డలకు మహా శక్తి పథకాలు తెస్తున్నాం. పేదవారికి స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించి ఇస్తాం. పింఛన్లు రూ. 4 వేలకు పెంచి ఇంటివద్దే ఇస్తాం. ప్రతిపక్షంలో ఉన్నారని పింఛన్లు కోల్పోయిన వారికీ పునరుద్ధరిస్తాం.

### * రాష్ట్ర బాగు కోసం కూటమికి శ్రీ పవన్ కళ్యాణ్ నాంది పలికారు

మాకు అనుభవం ఉంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న పట్టుదల ఉంది. రాష్ట్రం బాగు కోసం మూడు పార్టీలు కలిశాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రం కోసం ఆలోచించే వ్యక్తి. నేను జైల్లో ఉన్నప్పుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఒక్కటే చెప్పారు. రాష్ట్రంలో ఓటు చీలడానికి వీల్లేదు. కలసి పోటీ చేద్దామని మొదట చెప్పిన వ్యక్తి ఆయన. మూడు పార్టీలు కలవడానికి అదే నాంది. బీజేపీ, టీడీపీ, జనసేన కలిసింది మా కోసం కాదు.. రాష్ట్రం కోసం. అంతా తగ్గాం. ఒక అవగాహనకు వచ్చాం. వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు. ఈ ముఖ్యమంత్రి 2014లో తండ్రి మరణం సానుభూతితో వచ్చాడు. 2019లో బాబాయ్ ని గొడ్డలితో చంపి రాజకీయం చేశాడు. ఇంతకీ.. హూ కిల్డ్ బాబాయ్? పోయిన ఎన్నికల్లో కోడి కత్తితో, ఇప్పుడు గులకరాయితో డ్రామా ఆడుతున్నాడు. అది మేమే చేయించామంట. ఇలాంటి విశ్వసనీయత లేని వ్యక్తిని చిత్తు చిత్తుగా ఓడించి ప్రజలే తగిన చికిత్స చేయాల్సిన సమయం ఆసన్నమైంది. శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి, బాలసుబ్రహ్మణ్య ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. రైల్వే కోడూరులో జనసేన తరఫున శ్రీ శ్రీధర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. వీరిని అఖండ మెజారిటీతో గెలిపించండి. వైసీపీకి డిపాజిట్లు కూడా రాకూడదు" అన్నారు.






# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం


శుక్రవారం, 26 ఏప్రిల్ 2024





## తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ సమస్యల వలయంగా మారింది

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ సమస్యల వలయంగా మారిందని తాడేపల్లిగూడెం అసెంబ్లీ కూటమి అభ్యర్ధి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 21,22,23,24 వార్డులలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్రాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలతో మురికి కూపంగామారిందన్నారు. సరైన పరిపాలన అందించకుండా కేవలం మున్సిపాలిటీని తమ అవినీతి సంపాదనకు కేంద్రంగా మార్చుకున్న కొట్టు సత్యనారాయణ ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కూటమి అభ్యర్ధిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపించాలనికోరారు. 2014 నుండి 19 వరకు వందల కోట్లతో మునిసిపాలిటీని అభివృద్ధి చేశామని తుది దశకు చేరిన పనులు సైతం నిర్వీర్యం చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసిన ఘనత స్థానిక శాసనసభ్యులు కే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట తాతాజీ తదితరులు ఉన్నారు.



## జగన్ ను తరిమికొట్టేందుకు జనసేన, టీడీపీ, బిజేపీ పార్టీలు కలిసికట్టుగా పోరాడుతున్నాయి!



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: ఆంధ్రప్రదేశ్ ను పీడిస్తున్న జగన్ తరిమికొట్టేందుకు జనసేన తెలుగుదేశం భారతీయ జనతా పార్టీ కలిసికట్టుగా పోరాడుతున్నాయని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ వెల్లడించారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. సకల జనుల్లో చైతన్యం తెచ్చేందుకు ఉమ్మడిగా కార్యాచరణ చేస్తూ ప్రజల వద్దకు వెళ్తున్నామని బుధవారం జరిగిన ఎన్నికల శంఖారావంలో 14,17 వార్డులలో నవ్వారుపేట మరియు నరసింహ పేట నందు తెలుగుదేశం ఇంచార్జ్ వలవల బాబ్జి బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ తెలుగుదేశం మాజీ వైస్ చైర్మన్ గొర్ల శ్రీధర్ వార్డులో గజమాలతో స్వాగతం పలికి ప్రజలతో మమేకమై ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఇంటికి హారతులు ఇచ్చి శ్రీనివాస్ ని అక్కడ ప్రజలు ఆశీర్వదించారు. వార్డులలో నెలకొన్న సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మా కూటమిని ఆశీర్వదించాలని కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ముందుగా రోడ్ల వ్యవస్థ డ్రైనేజీలు వ్యవస్థ మెరుగుపరుస్తామని శ్రీనివాస్ తెలిపారు.

## రాష్ట్ర కార్యదర్శి శివశంకర్ ని కలిసిన అళహరి సుధాకర్



శతఘ్ని న్యూస్: మంగళగిరి: పిఠాపురంలో పవన్ కళ్యాణ్ నామినేషన్ కు హాజరై తిరుగు ప్రయాణంలో గురువారం కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ జనసేన కేంద్ర కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్ ని కలిసి వారికి కావలి జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభ మెమోంటో ఇవ్వడం జరిగింది. వారు కావలి నియోజకవర్గంలో టీ డీ పీ వాళ్ళతో ఎలక్షనీరింగ్, తదితర అంశాలు ఎలా ఉందో అని అడిగి తెలుసుకున్నారు.

## గోపాలరావుకు జనసేన నాయకుల ఘననివాళులు



శతఘ్ని న్యూస్: భావదేవరపల్లి జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థి ముమ్మారెడ్డి శ్రీను తండ్రి గారైన గోపాలరావు ఇటీవల కాలం చేసిన విషయం అందరికి విధితమే.. గురువారం భావదేవరపల్లిలోని వారి స్వగృహం నందు గోపాలరావు పెదకర్మ కార్యక్రమంలో నివాళులు అర్పించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండలి రాజేష్, నాగాయలంక మండల నాయకులు బండ్రెడ్డి హరి, మల్లికార్జున, మురళి, సురేష్, నరేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తాడేపల్లిగూడెం జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం కూటమి అభ్యర్ధి బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా వైసీపీ మాజీ కౌన్సిలర్ పైబోయిన వైదేహి మరియు కర్ణం శ్రీను తేలప్రోలు వారి కుటుంబ సభ్యులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వం పటిమా, పార్టీ సిద్ధాంతాలు, భావజాలం నచ్చి జగన్మోహనరెడ్డి చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను కూటమి అభ్యర్థులు తిప్పి కొడతారన్నారు. ఈ కార్య క్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం టిడ్కో గృహా సముదాయంలో మారం వెంకటేశ్వర ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కోట్ల రూపాయల ఖర్చుపెట్టి అప్పటి ప్రభుత్వం నిర్మించిన గృహాలను లబ్ధిదారులకు ఇవ్వకుండా తాత్సారం చేసి 90 శాతానికి పైగా పూర్తయిన అపార్ట్మెంట్లను సైతం పూర్తి చేయకుండా అలసత్వం ప్రదర్శించిన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. కూటమి అధికారంలోకి రాగానే టిట్కో గృహాలకు కనీస అవసరాలు అయినా త్రాగునీరు డ్రైనేజీ తదితర అవసరాలను ఆరు నెలల్లో పరిష్కరిస్తానని బొలిశెట్టి హామీ ఇచ్చారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన నిర్మాణాలు పిచ్చి మొక్కలతో పగుళ్ళతో అస్తవ్యస్తంగా తయారయ్యాయని ఆయన వాపోయారు. కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## సుజనా చౌదరి తరపున ప్రచారంలో పాల్గొన్న అళహరి సుధాకర్


శతఘ్ని న్యూస్: విజయవాడ: పిఠాపురంలో పవన్ కళ్యాణ్ నామినేషన్ కు హాజరై తిరుగు ప్రయాణంలో విజయవాడలో కావలి నియోజకవర్గ ఇంఛార్జి అళహరి సుధాకర్ ఉమ్మడి బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి చెల్లెలు శ్రీమతి ధనలక్ష్మితో కలిసి విజయవాడలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ శ్రీమతి ధనలక్ష్మి గారు హైదరాబాద్ లో ఎన్నో ఏళ్లుగా చాలా సన్నిహితులు, మా ఫ్యామిలీ ఫ్రెండ్స్ అని బీజేపీ తరుపున సుజనా చౌదరి గారు ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ–జేఎస్పీ–టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా నిలుచున్న సంధర్భగా వారికి సంఘీభావంగా వారిని గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఉంది కాబట్టి ప్రచారంలో పాల్గొనడం జరిగిందని సుజనా చౌదరి గారు ఇక్కడి నిలబడటమే మీ అదృష్టం అని వారిని గెలిపించు కుంటే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అని తప్పక కమలం గుర్తుకే ఓటు వేసి గెలిపించ వలసినదిగా అక్కడి ప్రజలను కోరడము జరిగింది అన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 ఏప్రిల్ 2024


## ఘనంగా శ్రీమతి వినుత కోటా జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా జన్మదిన సందర్భంగా గురువారం పెద్ద ఎత్తున శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని 4 మండలాల్లో నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పెద్ద ఎత్తున సంబరాలు జరిపి 14 చోట్ల కేక్ కటింగ్, అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా రామసేతు వంతెన వద్ద భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని గోశాల నందు గోవులకు దానా అందించడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం ఏరియా ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్, జ్యూస్, పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర ఆలయం, బిక్షాల గాలి గోపురం వద్ద అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం పెళ్లి మండపం వద్ద కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, ఇందిరా కాలనీ నందు కేక్ కట్టింగ్, అన్నదానం నిర్వహించారు. తొట్టంబేడు మండలం, చిలకావారి కండ్రిగ నందు కేక్ కట్టింగ్ నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం, బంగారమ్మ కాలనీ నందు కేక్ కట్టింగ్ నిర్వహించారు. తొట్టంబేడు పంచాయతీ లోని అమ్మ ఆశ్రమం నందు వృద్దులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఏర్పేడు టౌన్ నందు కేక్ కటింగ్, అన్నదానం నిర్వహించారు. ఏర్పేడు మండలం, వికృత మాల ఆశ్రమం నందు కేక్ కటింగ్ చేసి, స్నాక్స్ అందించారు. రేణిగుంట మండలం అక్షయ క్షేత్రం అందు బియ్యం, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. రేణిగుంట పట్టణం బస్టాండ్ సెంటర్ వద్ద భారీ కేక్ కట్ చెయ్యడం జరిగింది. ఈ వేడుకలలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు వినుతని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పైన కార్యక్రమాల్లో ఆ ఆ మండలాల నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## టిడిపితోనే అభివృద్ధి సాధ్యం: టిడిపి అభ్యర్థి ఆనందరావు

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అమలాపురం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు అన్నారు. గురువారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా అమలాపురం పట్టణం 15,16,17వ వార్డులలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను ఓట్లు అభ్యర్థి అందించారు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసుకున్న తనకు, మరియు టిడిపి పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్‌మాధూర్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం అమలాపురం పట్టణం లో 17వార్డుకు చెందిన సుమారు 50 మంది వైసిపి కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో సైదుల వెంకటరమణ, కేతా సతీష్, ఫణి, ఎస్. గణపతి, ఎన్.రాజు, ఎం.సతీష్, డి.వెంకటేష్, ఎన్.నాగరాజు, కరుణమయి, పితాని నరేష్, కళ్యాణ్, బాబి, కే వంశీ, జి సాయి, ఎస్ రషీద్, ఎస్ గణేష్, సిహెచ్ మోహన్, ఎం చందు, కముజు రమేష్, కొప్పిశెట్టి ఫణితో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మెట్ల రమణబాబు, అల్లాడి సోంబాబు, నల్లా స్వామి, తిక్కిరెడ్డి నేతాజీ, నల్లా మలీ పెట్టేటి విజయలక్ష్మి, చిక్కాల గణేష్, గంపల ప్రసాద్, అయితే బత్తుల రత్నాకర్, పూర్ణిమ, అబ్బాయి వెంకన్న, బొర్రా ఈశ్వరరావు, బొర్రా వెంకటేశ్వర్లు, నల్లామల్లి, ఎండి షఫీ, మీనా కుమారి, కర్రి రామస్వామి, శెట్టిబత్తుల దిన్నాబాబు, ఆర్ భరత్, గెద్దాడ సత్యవాణి, వాసంశెట్టి శ్రీనివాసు, వెంకటేశ్వరరావు, రాయుడు ఈశ్వర్, రాయుడు బాబ్జి, రేవు ప్రసాద్, ఎనమదల రాంబాబు, కాండ్రేగుల త్రినాథ్, కర్రి రామస్వామి, ఏడిద శీను, జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నరసాపురం నియోజకవర్గంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరికలు



శతఘ్ని న్యూస్: నర్సాపురం: జనసేన పార్టీ సిద్ధాంతాలు మరియు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నరసాపురం నియోజకవర్గం, శేరేపాలెం గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ తణుకుల ముక్తేశ్వర రావు మరియు వారి అనుచరులు ఉన్నమట్ల చినబాబు, దీపాటి ఇస్సాకు, బొడ్డు సత్య ప్రసాద్, విల్లూరి యోహాను, బూసి ఇస్సాకు, విల్లూరి రత్నరాజు, విల్లూరి శ్యాంబాబు, సోడదాసి కుటుంబరావు, దీపాటి ఇశ్రాయేలు, నల్లి రత్నరాజు, శిరిగినీడి పెద్దిరాజు, దూసనపూడి నరసింహారావు, బోయిన పెద్దిరాజు, చెన్ను శ్రీరాములు, కొత్తపల్లి సోమరాజు, తణుకుల కిరణ్, శిరిగినీడి బాబీ, కత్తుల రాంబాబు, దూసనపూడి రామాంజనేయులు, ఆకుల పెద్దిరాజు, గూడూరి శ్రీనివాస్, గంగుమోయిన ప్రసాద్, తణుకుల రామకృష్ణ, శిరిగినీడి సుబ్బారావు, కొత్తపల్లి త్రిమూర్తులు, దూసనపూడి బాలాజీ, దూసనపూడి ఏడుకొండలు మరియు దాదాపుగా 150 మంది మాజీ మంత్రి వర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు మరియు కలవకొలను తాతాజీ ఆధ్వర్యంలో, టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నాయకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## విజయవంతంగా బోనెల విజయచందర్ నామినేషన్

శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం నుంచి నాలుగవ వార్డు ప్రజలు, గోర్లి మంగమ్మ జనసేన పార్టీ నాయకురాలు పల్లి బంగారమ్మా, మద్దతు ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్ధిని బోనెల విజయచందర్ నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలు. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నిమ్మక జయకృష్ణ నామినేషన్ ఒక చరిత్ర





శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, సంయుక్త కార్యదర్శి పాలకొండ నియోజకవర్గం జనసేన జానీ మాట్లాడుతూ టీడీపీ బీజేపీ బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ సీతంపేట ఐ.టి.డి.ఏ ప్రాంతంలో నామినేషన్ సందర్భంగా నియోజకవర్గం నాలుగు మండలాల టీడీపీ, బీజేపీ, జనసేన గ్రామ నాయుకులు మండల నాయుకులు నియోజకవర్గం నాయుకులు, కార్యకర్తలు, సైనుకులు అభిమానులు, వీరమహిళలు అభిమానులు వేలాదిగా వచ్చిన ప్రజలు అందరికి నాయొక్క నమస్కారములు, ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను. అది నామినేషన్ లా లేదు గెలుపు విజయం ఊరేగింపులా ఉంది, ఇంతటి మండుటెండలో కూడా ప్రజలు 8 కిలోమీటర్లు ప్రాంతం వరుకు ప్రజలు సుమారు లక్ష మందకి దగ్గరలో ఒక నామినేషన్ కి రావడం అంటే పాలకొండలో ఇది ఒక చరిత్ర నియోజకవర్గం మొత్తం ఓట్లు 1,90,000 దగ్గరలో ఉంటే జయకృష్ణ గారు నామినేషన్ కే లక్ష మంది రావడం అంటే సుమారు 50,000 మెజారిటీ ఉమ్మడి అభ్యర్థి జనసేన జయకృష్ణ గారు గెలుపు ఉండే విధంగా ప్రతి గ్రామం లో ప్రతి మండలం లో ఉమ్మడి పార్టీ నాయుకులు ప్రజలు దగ్గరికి వెళ్ళి గాజు గ్లాస్ గుర్తుపైన ఓటు వేసే విధంగా తెలియజేయ్యాలి అని కోరుకుంటున్నానని తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 26 ఏప్రిల్ 2024


## వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారు

* రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా కూటమి ప్రభుత్వం రాబోతోందన్న సంకేతం వస్తోంది
* ఎర్రచందనాన్ని వైసీపీ నాయకులు ఇంధనంలా వాడుకుంటున్నారు
* ఎర్రచందనం స్మగ్లింగ్ కు అడ్డొచ్చినోళ్లను నరికేస్తున్నారు
* ఎర్రచందనం మాఫియా డాన్ గంగిరెడ్డితో మిథున్ రెడ్డి కలిసి తిరుగుతున్నారు
* ధైర్యం లేని సమాజంలో మార్పు రాదు
* జగన్ రెడ్డి, మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డికి యువత భయపడాల్సిన అవసరం లేదు
* వాళ్ళు 8 అడుగులు లేరు... వాళ్లలో బ్లూ రక్తం ప్రవహించడం లేదు
* రైల్వేకోడూరు వారాహి విజయభేరి యాత్ర బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'కష్టాలు, త్యాగాలు, బలిదానాలు మనవి.. సంపద జగన్ రెడ్డి, మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డిదా..? వీళ్లకు దోపిడీ మీద ఉన్న ధ్యాస పాలన మీద లేదు. ఈ ఐదేళ్ల కాలంలో 30 వేల మంది ఆడబిడ్డలు రాష్ట్రం నుంచి అదృశ్యమైతే వీళ్లకు పట్టదు. రాయలసీమ ఏమైనా జగన్ గుత్తాధిపత్యమా..?' అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రశ్నించారు. ఎర్రచందనాన్ని ఇంధనంలా వాడుకుంటున్నారని, అడ్డొచ్చినోళ్లను నరికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేది కూటమి ప్రభుత్వమే... ప్రజలను బాధిస్తున్న ప్రతి ఒక్క వైసీపీ గూండాన్ని వీధుల్లోకి లాక్కొస్తామని హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గురువారం రైల్వే కోడూరులో నిర్వహించిన వారాహి విజయభేరి యాత్ర బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ అరవ శ్రీధర్ గార్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాయలసీమలో పెద్దిరెడ్డి కుటుంబం పాపాలు పెరిగిపోయాయి. ఎర్రచందనం స్మగ్లింగ్ కు అడ్డొస్తున్నారని 40 మంది వరకు చంపేశారు. మరికొందరి కాళ్లు, చేతులు నరికేశారు. ఆస్పత్రిలో ఇంజెక్షన్లు ఇచ్చి చంపేస్తున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ డాన్ గంగిరెడ్డిని 2015లో మారిషస్ లో అరెస్ట్ చేశారు. అతను అలిపిరి ఘటనలో నిందితుడు. వైసిపి వచ్చాక బయటకు వచ్చి ఇప్పుడు మిథున్ రెడ్డితో కలిసి తిరుగుతున్నాడు. రాజకీయపరంగా మా ప్రాంతానికి ఎవరిని రానివ్వమని మిథున్ రెడ్డి గొప్పగా చెబుతారు. అలాంటప్పుడు పిఠాపురంలో నీకు పనేంటి..? వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా మార్పు కోసం రోడ్ల మీదకు వస్తున్నారు. నిజంగా యువత ధైర్యం చేసి రోడ్ల మీదకు వస్తే జగన్ రెడ్డి, మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి రోడ్ల మీదకు రాగలరా..? నేను వచ్చినప్పుడు బయటకు రావడం కాదు. తప్పు జరిగినప్పుడు బయటకు రావాలి. ధైర్యం లేని సమాజం కుళ్లిపోతుంది. రాయల వారు ఏలిన నేల ఇది. ఆ సీమ నుంచి వచ్చిన మీరు భయపడతానంటే ఎట్లా..? కూటమి మీకు అండగా ఉంటుంది. మీకు ధైర్యం లేకపోతే మార్పు రాదు. ఒకవైపు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు గారు, మరోవైపు మూడున్నరేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కిరణ్ కుమార్ రెడ్డి గారు మనకు అండగా ఉన్నారు. తండ్రి చనిపోయిన రెండో రోజుకే ముఖ్యమంత్రి అవ్వాలని సంతకాలు సేకరించిన వ్యక్తికా మీరు భయపడేది. వాళ్లు ఏమైనా 8 అడుగులు ఉన్నారా..? కొడితే దెబ్బ తగలదా..? ఆయనలో బ్లూ రక్తం ఏమైనా ప్రవహిస్తుందా..? రాయలసీమ తిండి మీరు తింటున్నారు. అదే శౌరుషం మీలోనూ ఉంది. జగన్ రెడ్డి, మిథున్ రెడ్డి, గంగిరెడ్డి, పెద్దిరెడ్డి వంటి వారికి భయపడతారా..? మనం గొడవలకు దిగనక్కర్లేదు. కత్తులు, కర్రలు తీయనక్కర్లేదు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి చాలు. వీరి అరాచకాలకు చరమగీతం పాడుదాం.

★ ధైర్యంగా ఉంటేనే మార్పు వస్తుంది

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తాం. సీపీఎస్ కు బలమైన పరిష్కారం చూపిస్తాం. జిల్లాలను అడ్డగోలుగా విభజించారు దానిని సరిచేస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజీలు తీసుకొస్తాం. వైసీపీ ప్రభుత్వం పోలీసు శ్రమను దోపిడీ చేసింది. కూటమి అధికారంలోకి రాగానే పోలీసులకు టీఏ, డీఏలు సకాలంలో ఇవ్వడంతో పాటు వారంతపు సెలవులు ఇస్తాం. ఒకటో తేదీనే జీతాలు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. సమాజంలో ధైర్యం చచ్చిపోయింది. ఆడపడుచులే మగవారిలో ధైర్యం నింపాలి. అక్రమాలు, అన్యాయాలపై పోరాడేలా చేయాలి. ధైర్యంగా ఉంటేనే మార్పు వస్తుంది. ధైర్యం ఉన్న చోటే లక్ష్మి ఉంటుంది. అభివృద్ధి ఉంటుంది. బూతులు తిట్టే అసెంబ్లీ కాదు ఆరోగ్యకరంగా చర్చలు జరిగేలా చేస్తాం. కేంద్రంలో మోడీ గారు.. రాష్ట్రంలో మేమంతా మీకు సేవకుల్లా పనిచేస్తాం. శ్రీకాకుళం, విజయనగరం ఇలా రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ఒకటే సంకేతం వస్తోంది. కూటమి ప్రభుత్వం వస్తుంది... వైసీపీ అవినీతి కోటలను బద్దలు కొడుతున్నాం. రాజంపేట లోక్ సభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, రైల్వే కోడూరు శాసనసభ కూటమి అభ్యర్థి శ్రీ అరవ శ్రీధర్ పోటీ చేస్తున్నారు. వీరిని భారీ మెజార్టీతో గెలిపించాలి. వారి మెజార్టీ ఎలా ఉండాలి అంటే ఎన్నికల్లో పోటీ చేయాలంటేనే భయపడేలా ఉండాల"న్నారు.

## ఇంటింటికీ జనసేన- తెలుగుదేశం- బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం మండలం కలవచర్ల గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ.. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజా పరిపాలన తీసుకురావడానికి, మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్ధించిన వీరమహిళా సాధికార కమిటీ కో –ఆర్డినేటర్ శ్రీమతి తోట ప్రత్యూషా దేవి, బత్తుల వందనాంబిక.

## శ్రీరామనవమి అన్నసమారాధన కార్యక్రమాల్లో పాల్గొన్న బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: కోరుకొండ మండలం కోరుకొండ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి భారీ అన్నసమారాధనకు విచ్చేసిన అశేష భక్తజనులకు అన్నవితరణ చేయడం జరిగింది. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి భారీ అన్నసమారాధనకు విచ్చేసిన అశేష భక్తజనులకు అన్నవితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో వైసీపీ నుండి 100 మంది జనసేనలో చేరిక



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గంలో స్థానిక సంస్థలకు చెందిన వైసీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు 100 మందికి పైగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు సమక్షంలో గురువారం జనసేన పార్టీలో చేరారు. పిఠాపురం రూరల్ మండలం గోకివాడ గ్రామానికి చెందిన మొత్తం వైసీపీ కార్యవర్గం వైసీపీ పాలనపై పూర్తి స్థాయిలో విసుగుచెంది మూకుమ్మడిగా వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. గ్రామ పంచాయతీ నిధులను వైసీపీ పక్క దారి పట్టించి, సర్పంచ్ అధికారాలను తొలగించేసిందని, తమ గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని, తమ సొంత డబ్బులతో గ్రామ అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు కూడా చెల్లించలేదని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు శ్రీ నాగబాబు గారికి తెలిపారు. శ్రీ కయ్యాల పవన్ కుమార్, శ్రీ వేన్న జగదీష్, శ్రీ కీర్తి హరిబాబు, శ్రీ నామా సురేష్, శ్రీ జ్యోతుల శ్రీనివాసరావు ,శ్రీ దంగేటి నాగేశ్వరరావు, శ్రీ జీలకర్ర సూర్యనారాయణ, శ్రీ గుండ్ర సీతారాం, డాక్టర్ పిల్లా శ్రీధర్, శ్రీ పి.వెంకట రెడ్డి, శ్రీ పి.రామిరెడ్డి, శ్రీ. ఎస్. శివనాగరాజు తదితరుల నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయి.

* వైసీపీపై ప్రజా వ్యతిరేకత పెరిగిపోతోంది

వైసీపీ రాక్షస పాలనపై ప్రజల్లో తిరుగుబాటు, వ్యతిరేకత పెరిగి పోతోందని, ప్రజలు ఇప్పటికే రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని, మరి కొన్ని రోజులు ఇలానే ఉంటే వైసీపీ నాయకుల పరిస్థితి ఊహించుకోవడం కూడా కష్ట సాధ్యమని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. జనసేన పార్టీలో చేరిన వైసీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో శ్రీ నాగబాబు గారు ప్రత్యేకంగా మాట్లాడారు. గ్రామ పంచాయతీల నిర్వహణ, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధులు, స్థానిక నిధులు వైసీపీ ప్రభుత్వం దొంగిలించి పక్క దారి పట్టించిన తీరు వైసీపీ దోపిడి పాలనకు నిదర్శనమని అన్నారు. రోజుల తరబడి మాట్లాడినా తరగని దుర్మార్గపు చరిత్ర వైసీపీ ప్రభుత్వం లిఖించిందని తెలిపారు. ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసి హింసించడం వైసీపీ దిన చర్యగా తయారైందని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజల ఆదాయం తగ్గి నిత్యావసరాల ధరలు పెరిగి పోయాయని, కూటమి ప్రభుత్వంలో నిత్యావసర వస్తువుల ధరలు క్రమబద్ధీకరించి, అభివృద్ధితో కూడిన ఆదాయ వనరులు, సంక్షేమం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వెల్లడించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు శాసన సభ్యులుగా పిఠాపురం నియోజకవర్గంను దేశంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దే బృహత్తర ప్రణాళికతో వస్తున్నారని వివరించారు.